
# కల్లోల సముద్రం



— రామాచంద్ర మౌళి

విడిచిన బాణంలా దూసుకువస్తున్న 'కాంటెస్సా' కారు మెల్లగా వేగాన్ని తగ్గించుకుని మెత్తగా ఆగిపోయింది.

ఇరవై ఐదేండ్ల తేజ టై సవరించుకుంటూ ప్రక్కనే డ్రైవింగ్ సీట్‌లో వున్న తండ్రి ప్రసన్న వంక చూశాడు. ఎప్పుడూ భావరహితంగా, గంభీరంగా సముద్రంలా వుండే తండ్రి అదే సహజ శైలిలో. ఇంజన్‌ను ఆపి డన్‌హిల్ సిగరెట్‌ను వెలిగించి డోర్ తెరుచుకుని, నిలబడి రెండు చేతులనూ పాంట్ జేబుల్లో పెట్టుకున్నాడు.

తేజ కారు డోర్స్ లాక్ చేసి వచ్చి, తండ్రి దగ్గరగా నిలబడి —

ఎదురుగా సముద్రం పోరాట సంకేతమైన మౌన ధ్వనిని వినిపిస్తూనే వుంది. అలల చప్పుడు లయబద్ధంగా హృదయంపై మృదంగం వాయిస్తున్నట్టు ఎడతెగకుండా వినబడుతోంది.

ఎటుచూసినా ఇసుకే కనిపిస్తున్న ఆ ప్రాంతంలో అక్కడక్కడ పలుచగా జనం కనిపిస్తున్నారు.

తేజకు తెలుసు తండ్రి బాధనుగానీ, ఆనందాన్నిగానీ ఎవరితోనైనా పంచుకోవాలనుకున్నప్పుడు తప్పనిసరిగా సముద్రతీరాన్నే రంగస్థలంగా ఎన్నుకుంటాడని. తను ఎమ్.బి.ఎ. చదివేందుకు ప్రయాణమై వెళ్ళే రోజు కూడా తండ్రి సరిగ్గా ఇదే ప్రదేశంలో, ఇదే వాతావరణంలో దాదాపు ఓ గంటసేపు గడిపాడు.

ఇప్పుడేదో కీలకమైన విషయాన్ని ముచ్చటించేందుకు తనను వెంట తీసుకుని వచ్చినట్టు స్పష్టంగా అర్థమైంది తేజకి —

ఏమిటా కీలకమైన విషయాలు — అని ఆలోచిస్తున్నాడతను.

ప్రసన్న నడుస్తున్నాడు మౌనంగా. బూట్లు ఇసుకలో భారంగా దిగబడుతున్నాయి. ప్రక్కన తేజ.

"ఇరవై సంవత్సరాలు దాటిన తర్వాత కొడుక్కీ తండ్రికీ నడుమ వుండవలసింది తండ్రీకొడుకుల సంబంధం కాదు. స్నేహం ..."

"..." తేజ మాట్లాడలేదు. తండ్రి ముఖంలోకి చూశాడు.

అదే సముద్ర గాంభీర్యం.

"నిజమైన స్నేహితులు మనసులో ఏదీ దాచుకోరు. అనుభవాలనూ, అనుభూతులనూ పంచుకుంటారు."

"......" నడుస్తున్నారిద్దరూ.

"ఇప్పుడిక మనం తండ్రీ కొడుకులం ఏ మాత్రం కాదు. వుయార్ ఫ్రెండ్స్."

చుట్టూ ఎక్కడా జనం అలికిడి లేదు. సముద్రపుటలల ధ్వని చాలా స్పష్టంగా, ఎంతో గంభీరంగా ప్రత్యేకమైన నేపథ్య సంగీతంలా వినబడ్తోంది.

"తేజా ... ఈ సముద్రం నాకు గురువు - తల్లి




... దైవం, ప్రేరణ ... ఎన్ని రాత్రులు ఈ తీరంపై దుఃఖించావో, ఎన్నిసార్లు ఈ మౌన మహా సముద్రం నుండి ఊరట పొందావో, ఎన్నిసార్లు ఈ అలలతో అనునయింపబడ్డావో నాకు తెలుసు. ఈ కెరటాల మౌన భాషను తెలుసుకోడానికి మనిషికి హృదయం కావాలి ...'' చెప్పుకుపోతున్నాడు ప్రసన్న.

తండ్రివంక విచిత్రంగా చూశాడు తేజ. రామ లక్ష్మణులకు మంత్రోపదేశం చేస్తూ అతీత ధ్యాన సముద్రలో నడచివెళ్తూనే వున్న విశ్వామిత్రుడు కనిపిస్తున్నాడతనికి తండ్రిలో.

''మనిషి ఎప్పుడూ ప్రకృతి నుంచే ప్రేరణ పొందాడు, ప్రకృతి నుండే నేర్చుకున్నాడు, ప్రకృతి లోనే ఒదిగి ఊరట పొంది ప్రకృతిలోనే కలిసి పోయాడు... ఇటీజ్ ఎ వండ్రఫుల్ సైక్లిక్ యాక్టివిటీ- విచిత్రమైన చక్రగతి...''

''......''

ప్రసన్న సిగరెట్టు నుసి గాలిలో ఎగిరివచ్చి తేజ కన్నుల్లో పడింది. సున్నితంగా కళ్ళు నులుము కుంటూ,

''ఇప్పుడు నీకు ఒక అతి ముఖ్యమైన విషయం చెప్పబోతున్నాను ... జాగ్రత్తగా విని ఖచ్చితంగా విశ్లేషణ చేసుకో -''

మరుగ్గా చూశాడు తండ్రివంక -

రెండు జతల బూట్ల ముద్రలో తడి ఇసుకపై ప్రక్కప్రక్కన పడుతూ సాగిపోతున్నాయి.

''మనిషిని విజయుణ్ణి చేసి గర్వపడేలా హీరోగా నిలబెట్టేవి ఎప్పుడూ వాడి గుండెల్లో లావాలా మరిగే కష్టాలూ, కన్నీళ్ళూ, వేదనలూ. ఆకలి మనిషిని మృగంగా మార్చితే వివేచనతో కూడిన కసి కష్టాల ఊపిరితో పోరాటబాటలో నడిపి గమ్యాన్ని చేరుస్తుంది. చరిత్రలో కష్టాల పునాది నుండి జీవితాలను స్వయంగా నిర్మించుకుని ప్రసిద్ధులైన గొప్ప వారు ఎందరో కనిపిస్తారు...''

''......'' తేజ జాగ్రత్తగా, పరిశీలనాత్మకంగా వింటున్నాడు.

''ముప్పయి ఐదు సంవత్సరాల క్రితం మీ అమ్మ, నేను ... ఇక్కడే ... సరిగ్గా ఈ సముద్రం ఒడ్డునే తినడానికి తిండిలేక, చేద్దామంటే పనిలేక, ఇద్దరమూ గోల్డ్ మెడలిస్ట్లమై వుండీ - గుండెల నిండా ఒట్టి ఆత్మవిశ్వాసంతో, కళ్ళ నిండా సముద్రమంత దుఃఖంతో శూన్యంగా కనిపించే భవిష్యత్తును వీక్షిస్తూ ... కృంగి కృంగి, అంతర్మథనంతో కుమిలి కుమిలి, దుఃఖంలోనుండి కసినీ, కసిలో నుండి కర్తవ్యాన్నీ, కర్తవ్యంలో నుండి దీక్షతో నిండిన సాధననూ రూపొందించుకుని ...''

''......'' తేజకు ఎవరో సముద్రాంతరాంతరాల్లోనుండి ఏదో జీవన రహస్యాన్ని ప్రవచిస్తున్నట్టు

## 'చెరసాల'

గమనిక: అనివార్య కారణాల వలన ఈ సంచికలో 'చెరసాల' సీరియల్ ప్రచురించలేకపోతున్నాం. గమనించమనవి.

—ఎడిటర్

గా అనిపిస్తోంది.

''సముద్ర అలల ధ్వని వినిపిస్తోందా తేజా ...''

''ఔను...''

''ఈ చప్పుడు ఎప్పుడూ ఆగిపోదు. మనిషి గుండె చప్పుడూ అంతే ... ఇదో నిరంతర అనంత క్రియ. తపస్సు వంటి సాధనలో నిమగ్నమైన మనిషి ఎప్పుడూ సముద్రాన్ని ఊపిరిగా గ్రహించి లక్ష్యాన్ని చేరాలి. విశ్రమణ అనేది పద భ్రష్టత్వం. అలసట అనేది మరణం.''

''లక్ష్యం ఏమై వుండాలి...?'' తేజ ప్రశ్న.

''తనను బ్రతికిస్తూ ఎదుటివాళ్ళని కూడా బ్రతికింపచేసేది.''

''సాధన ఏమిటి...?''

''నీతికి కట్టుబడి ధర్మబద్ధంగా విజృంభిస్తూ పోవడం''

''డబ్బు సంపాదించడమే ముఖ్య ధ్యేయమా మనిషికి...''

''కాదు. ఐతే డబ్బు అతి ప్రధానమైన జీవితావసరమని గుర్తించి సంపాదించడం, కాని డబ్బే జీవితం కాదని గ్రహించడం ... ఇవీ అతి సున్నితమైన జీవిత రహస్యాలు ...''

తేజ తననుతాను మనన చేసుకుంటున్నాడు.

''బోసిగా చాచిన చేయి అర్థిస్తుంది. బిగించిన పిడికిలి శాసిస్తుంది. ఎత్తి జెండాలా ఎగరేసిన చేయి ఫెళఫెళార్భటులతో విజయాన్ని సృష్టిస్తుంది...''

''నాన్నా ... నువ్వు మాట్లాడుతుంటే సముద్రమే నాతో సంభాషిస్తున్నట్టుగా వుంది...''

''తేజా... జీవితాన్ని జీవించి జీవించి ప్రయాణ చరమంలో ఆగి వెనక్కి తిరిగి చూసుకుంటే తప్పకుండా మనం తలెత్తుకుని గర్వపడే అనుభవాలే మన గుండెలో మిగిలిపోవాలి. సిగ్గుతో కుంచించుకుపోయే సంఘటన ఒకటి కనిపించినా ఆ బ్రతుకు ... ప్స్ ... వృధారా. మనం చేసే ప్రతి పని మనకే ప్రేరణ కావాలి...''

''నేను చాలా స్పష్టంగా నిన్ను దర్శించగలుగుతున్నాను నాన్నా...''

ప్రసన్న నడుస్తున్నాడు ఇసుకలో...

చుట్టూ నిశ్శబ్దం ... అలల చప్పుడు తప్పితే -

''నేను జీవితాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని ఈ

పత్రికా రంగంలో అడుగుపెట్టిననాడు నా ఆస్తి విలువ సున్న. అంటే ఆనాడు నేను పరమ బీదను. ఆకలి, కష్టాలు, కన్నీళ్ళు ఇవే నా పెట్టుబడి. కసి ఒక్కటే ఊపిరి ... ఇప్పుడు ప్రసన్న గ్రూప్ ఇండస్ట్రీస్ ఆస్తుల విలువలు రెండువందల కోట్లు. ఎందుకు చెబుతున్నాను ఈ స్టాటిస్టికల్ డేటా చెప్పకో -'' ప్రశ్న ...

''ఒక్క మనిషి తలుచుకుంటే ఈ దేశంలో ఒక జీవితకాలంలో రెండు వందల కోట్ల రూపాయలు సంపాదించగలడని ... లేదా ఇరవై వేల మంది జీవితాలను శాసించగలడనీ ...'' తేజ జవాబు చాలా సూటిగా వుంది.

''గుడ్ ... వెరీ గుడ్ ... నేను జీరో నుండి ప్రారంభమై రెండువందల కోట్ల దగ్గర విశ్రమించబోతూ నా జీవితానికి నేను ఓ హీరోగా మిగిలి పోబోతున్నాను. నువ్వు రేపటి నుండి ప్రసన్నా గ్రూప్ ఇండస్ట్రీస్ అధినేతగా రెండు వందల కోట్ల రూపాయల దగ్గర ప్రయాణం ప్రారంభించబోతున్నావు. నువ్వు ఎక్కడ మిగిలిపోతావు, ఎలా మిగిలిపోతావు ... ఏ రకంగా నీ జీవితాన్ని నువ్వు నిర్వచించుకుంటావు ... ఇవన్నీ నీపైన, నీ అభిరుచులపైన, నీ తత్వంపైన, నీ లక్ష్యాలపైనా ఆధారపడి వుంటాయి.'' ప్రసన్న మాట్లాడడం ఆపి, తేజ ముఖంలోకి ఓ లిప్తకాలం పరిశీలనగా చూచి, నడవడం ఆపి ... ఇక వెనక్కి తిరిగాడు.

''ఈ రోజు ఈ నా భారాన్ని నీకు అప్పగించాలనే నిన్ను నా వెంట తీసుకొచ్చాను తేజా. నీకు చాలా స్పష్టంగా ఓ తండ్రిగా చెప్పవలసినదంతా చెప్పాననే అనుకుంటున్నాను. ఇక నీ పథాన్ని రూపొందించుకోవలసి వుంది...''

తేజ మెదడు మరుగ్గా ఆలోచనల కెరటాలతో హృదయ మథనం చేస్తూనే వుంది ... నడుస్తున్నాడు మౌనంగా. అతనికాక్షణం ప్రక్కనున్న తండ్రిగానీ, చుట్టూ వున్న భయంకర సముద్రం గానీ స్ఫురించడం లేదు.

నడచీ నడచీ కారు దగ్గరకు రాగానే ప్రసన్న కారు డోర్ తెరిచాడు. తేజ ఎక్కి కూర్చున్నాక ఇంజన్‌ను స్టార్ట్ చేశాడు. కారు మెత్తగా కదలి కదలి లాంటి వాళ్ళిద్దర్నీ మోసుకుని వెళ్ళిపోయింది.

***

ప్రసన్న ఆ రాత్రి అసలే నిద్రపోలేకపోయాడు.

తెరచిన కళ్ళ వెనుక ఎన్నో ఆలోచనలు గర్జిస్తున్నాయి. ఏర్‌కండిషన్డ్ గది హృదయాన్ని చల్లబరచలేకపోతోంది.

ప్రక్కన భార్య ... కష్టాల్లో నుండి, కంకర బాటల్లో నుండి, కాశ్మీరు పట్టు బాటల్లోకి నడచి వచ్చిన జీవన సహచరి జానకి పసిపిల్లలా నిద్రిస్తోంది ప్రశాంతంగా.

# "నాకు కూడా దణ్ణం పెట్టు"

కె.వి. రెడ్డిగారు 'రోహిణి పిక్చర్స్'లో ప్రవేశించారు. ఏ హోదాలో?

జీతం, భత్యంలేని క్యాషియర్‌గా! ఆ రోజుల్లో ప్రతి సినిమా కంపెనీకి ఆఫీసుతో పాటు భోజనశాల గూడా వుండేది.

రెడ్డిగారికి ఫ్రీ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్! జీతం లేదు. చదువుకున్నవారు, నమ్మకమయినవారు గనుక క్యాషియర్ ఉద్యోగం.

ఆయన క్యాషియర్‌గా వున్నప్పుడు జరిగిన ఒక సంఘటన!

ప్రతినెలా మొదటి తేదీన అందరికీ జీతాలివ్వడం మామూలు.

అందరూ ఆఫీసుకు వచ్చి-క్యాషియర్ రెడ్డిగారి వద్ద క్యాష్ తీసుకుని రసీదు సంతకం చేసి ఇవ్వాలి.

శ్రీమతి కన్నాంబ 'గృహలక్ష్మి' చిత్రంలో హీరోయిన్ మాత్రమే గాక రోహిణీ సంస్థలో భాగస్తురాలు కూడా!

అందువల్ల ఆమెకు గౌరవ సూచకంగా ప్రతి నెలా 'చెక్కు' ఇంటికి పంపేవారు.

బెజవాడ కాంతమ్మ ఆ చిత్రంలో వేశ్యమాత పాత్ర ధారిణి. (వేశ్య: కాంచనమాల).

కాంతమ్మగూడా కన్నాంబ ఇంట్లోనే వుంటుండేది. ఆమెకు బంధువేమో గూడా!

అందరితో బాటు కాంతమ్మ గూడా ఆఫీసుకు వచ్చి నెల జీతం తీసుకుపోవలసి వచ్చేది!

ఆమె ఒకసారి, క్యాషియర్ కె.వి. రెడ్డిగారితో,

"ఏం కన్నాంబకు చెక్కు ఇంటికి పంపుతారు? నన్ను ఆఫీసుకు వచ్చి తీసుకోమంటారేం? అదీ ఆడే! నేనూ ఆడదాన్నే. అదీ ఆర్టిస్టే, నేనూ ఆర్టిస్టునే - నాకూ ఇంటికి పంపగూడదా?" అన్నదట.

రెడ్డిగారికి చుర్రుమన్నది. కాని కోపం దిగమింగుకుని ఏమీ సమాధానం చెప్పకుండా ఊరుకున్నారు.

ఒకరోజు - స్టూడియోలో షూటింగ్ అయిపోయింది. అందరూ ఇళ్ళకు వెళ్ళబోతున్నారు. బయట కార్లు నిలబెట్టి వున్నాయ్!



కన్నాంబ హెచ్.ఎం. రెడ్డిగారికి - బి.ఎన్. రెడ్డిగారికి నమస్కరించి కారు ఎక్కబోతున్నది.

కాంతమ్మగూడ ఆ ఇద్దరికీ నమస్కరించి కారు ఎక్కబోతుండగా-

'కాంతమ్మా' అని బిగ్గరగా కేక వినిపించింది. అందరూ అటు తిరిగి చూశారు.

కె.వి. రెడ్డి ఉగ్రుడై కళ్ళెర్ర చేసుకుని 'రా ఇటు' అని కాంతమ్మను గద్దించి పిలిచారు.

కాంతమ్మ అర్థంగాక 'ఏమిటి బాబు' అంటూ ఆయన దగ్గరికి వెళ్ళింది.

రెడ్డిగారు గద్దిస్తూ "నాకు కూడా దణ్ణం పెట్టు. వాళ్ళిద్దరూ రెడ్లే. నేనూ రెడ్డినే! వాళ్ళకి మాత్రం దణ్ణం పెట్టి పోతావేం? నాకు పెట్టకుండా" అని అరిచారు.

"ఏమిటి బ్రదర్" అంటూ బి.ఎన్. రెడ్డిగారు దగ్గరకొచ్చారు.

కె.వి. అంతకుముందు ఆఫీసులో జరిగినదీ కాంతమ్మ అన్న మాటలూ అతి సీరియస్‌గా చెప్పేసరికి,

అందరూ తమలో తామే నవ్వుకుని కె.వి. రెడ్డిగారిని శాంతపరిచారట!

అన్నిటికంటే చిత్రమైన విషయమేమిటంటే-

ఈ సంఘటన జరిగిన తరువాత దాదాపు 20 సంవత్సరాలకి మళ్ళీ ఆ కాంతమ్మనే 'దొంగరాముడు' చిత్రంలో రేలంగి తల్లి పాత్ర వేయడానికి పిలిపించినప్పుడు-

రెడ్డిగారు తన ప్రవర్తనకు తావే నవ్వుకుంటూ ఈ సంఘటనను ఎంతో రసవత్తరంగా నటించి చెప్పడం!

ఆయనకి అంత సెన్స్‌ఆఫ్ హ్యూమర్!

సేకరణ: బద్దిగం పాండురంగారెడ్డి,
కరీంనగర్

సాయంత్రం తేజతో సుస్పష్టంగా మాట్లాడడం, అతని హృదయాన్ని ఆలోచనలతో రగిలించడం, జీవితాన్ని బోధించడం, తండ్రిగా కొడుకును ప్రయోజకునిగా తీర్చిదిద్దడం, తండ్రిగా పుత్ర వ్యామోహం నుండి విముక్తం కావడానికి ఉద్యుక్తుడవడం, ఇన్నాళ్ళుగా తన తత్వాన్నీ, తన ఆలోచనలనూ, విధానాలనూ ఉద్దీపింపచేసి తేజను ఓ పరిపూర్ణమైన యువకునిగా తీర్చిదిద్ది -

ఇప్పుడు ఓ అగ్నిపరీక్షను అతని ముందు సృష్టించి,

ఏం నిర్ణయం తీసుకుంటాడు తేజ.

జీవితాన్ని ఏ రకంగా మలుచుకుంటాడు. తను ఆశించినట్టేనా ... లేక తన అంచనాలకు భిన్నంగానా... ప్చ్.

తల బద్దలైపోయింది రాత్రంతా...

ఎప్పుడో ఉదయం ఐదు గంటలకు నిద్రపట్టింది ప్రసన్నకు.

కలలో - మళ్ళీ సముద్రమే.

కల్లోల సముద్రం ... గర్జించే సముద్రం ... జీవితమంతా వెంట వుండి నడిపించి గుండెనిండా నిండిన పిడికెడు సముద్రం.

ఎప్పుడో మగత నిద్రలో - సముద్రాన్ని తట్టి నిద్ర లేపుతున్నట్టు జానకి హృదయాన్ని తట్టి కదిలిస్తూంటే,

ప్రసన్న ఉలిక్కిపడి కళ్ళు తెరిచి,

''తేజ తన గదిలో లేడండీ ... కాఫీ ఇద్దామని పోతే వాడి గదిలో ఈ కవర్ కనిపించింది -''

అందించింది జానకి.

కవర్‌పైన మూడే అక్షరాలున్నాయి. 'నాన్నకి' అని

నైట్ గౌనును సవరించుకుని, బాల్కనీలోకి వచ్చి నిలకడగా నిలబడి ... ఎదుట, దూరంగా ప్రశాంతంగా కనిపిస్తున్న సముద్రం వంక భావ రహితంగా చూసి కవర్‌ను చించాడు ప్రసన్న.

గురువుగారైన నాన్నగార్కి,

మొదటినుండీ మీనుంచి నేను నేర్చుకున్న దొక్కటే -

నేర్చుకోవడం.

జీవితాన్ని నేర్చుకున్నాను. జీవిత స్వరూపాన్ని నేర్చుకున్నాను. జీవిత లక్ష్యాలనూ, అర్థాలనూ నేర్చుకున్నాను.

ఆకలి, పేదరికం - ఇవే మనిషిని పోరుబాటలో నడిపించే మూలహేతువులు.

దుఃఖం, వేదన లేకుండా మనిషి దేన్నీ సాధించ లేదు.

మీరు శూన్యం నుండి ప్రారంభమై రెండు వందల కోట్ల స్థాయికి ఎదిగి మిమ్మల్ని మీరు ఓ హీరోగా మలచుకున్నారు. ఆ తృప్తిని మిగుల్చుకున్నారు. నేను రెండు వందల కోట్ల దగ్గిర ప్రారంభమై నేనూ హీరోనయ్యే అవకాశాన్ని పోగొట్టుకోలేను. మీరు న్యాయంగా, చట్టబద్ధంగా సంపాదించిన మన ఆస్తులను మన కార్మికులకు, మానవాళికి సేవచేస్తున్న మదర్ థెరెసా, రామకృష్ణ మిషన్ వంటి సంస్థలకూ ధారాదత్తం చేయండి.

ఓ తండ్రిగా మీరు నన్ను 'మనిషి'గా తీర్చి దిద్దారు.

మీ నుండి పొందిన స్ఫూర్తితో, బిగించిన ఖాళీ చేతులతో, ఈ దేశపు ఖాళీ వీధుల్లోకి అడుగిడుతున్న నేను తప్పకుండా విజయుణ్ణయి, హీరోనై మీరు గర్వించేలా మీ వారసునిగా మళ్ళీ ఓ చరిత్రను రాసేందుకు నన్ను ఆశీర్వదించమని ప్రార్థిస్తూ

మీ సృష్టి,
తేజ

ప్రసన్న కళ్ళనిండా సముద్రం నిండింది.

హృదయం ఉప్పొంగుతుండగా ఆకాశంవైపు చూస్తూ నిలబడ్డాడు.

అప్పుడే సముద్రాన్ని చీల్చుకుని ఎర్రగా సూర్యోదయమౌతోంది -

■

